APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/19-21

V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

సంపుటి : 6 సంచిక : 311 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 20-05-2020 బుధవారం పేజీలు :4 వెల : రూ.3/-

ఉపాధి హామి పనుల్లో మట్టి మాయం!

- వైకాపా మాజీ కౌన్సిలర్ నేతృత్వంలో మట్టి స్వాహా : కొల్లు ఆరోపణ

- మచిలీపట్నం పోతేపల్లి గ్రామ పంచాయతీ చెరువు మట్టి స్వాహా

(విన్యూస్, మచిలీపట్నం) : మచిలీపట్నం మండల పరిధిలో ఉపాధి హామి పనుల్లో మట్టి పెద్ద ఎత్తున తరలిపోతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార వైకాపా పార్టీ నాయకుల కనుసన్ననలోనే మట్టి అక్రమ తరలింపు విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామ పంచాయతి చెరువులో మట్టి తరలిపోతుందని గ్రామస్దులు ఆరోపిస్తున్నారు. గ్రామస్దుల ఆరోపణలతో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం ఉపాధి పనులు జరుగుతున్న చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైకాపా మాజీ కౌన్సిలర్ తను నిర్మిస్తున్న కల్యాణ మండపానికి పంచాయతీ చెరువు మట్టిని తరలిస్తున్నారని గ్రామస్థుల ఆరోపిస్తున్నారన్నారు. గ్రామస్తుల ఆరోపణల మేరకు

సదరు పంచాయతీ చెరువు, కల్యాణ మండపాన్ని పరిశీలించనన్నారు. శీలం బాబ్జి అనే మాజీ కౌన్సిలర్ ఎటువంటి అనుమతులు లేకుండా ఉపాధి హామీ పథకం కింద తవ్వుతున్న చెరువు మట్టిని అక్రమంగా తాను నిర్మిస్తున్న కల్యాణ మండప నిర్మాణానికి తరలిస్తున్నాడంటూ ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన రోజు నుండి బందరులో ఆ పార్టీ నేతలు మట్టి మాఫియాకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ మట్టి తరలింపుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

మడ అడవుల నరికివేతకు రాజకీయ రంగు

- వైకాపా ఆధ్వర్యంలో ధర్నా

- ఏఎస్పీకి ఫిర్యాదు చేసిన గిలకలదిండి తేదేపా నాయకులు

(విన్యూస్, మచిలీపట్నం) : మచిలీపట్నం గిలకలదిండిలో మడ అడవుల నరికివేత వివాదానికి రాజకీయ రంగు అలుముకుంది. మడ అడవుల నరికివేతపై హైకోర్టు స్టేటస్ కో ఇచ్చిన నేపథ్యంలో ఇళ్ల స్దలాల పంపిణీ అగిపోయినట్లే. ఈ నేపథ్యంలో తెలుగుదేశం నాయకులు కొల్లు రవీంద్ర నేతృత్వంలో హైకోర్టులో కేసు వేసి ఇళ్ల స్దలాల పంపిణీ అపివేశారని వైకాపా నాయకులు నేతృత్వంలో మంగళవారం గిలకలదిండిలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. కొల్లు రవి డౌన్‌డౌన్ తెలుగుదేశం డౌన్‌డౌన్ అంటూ ఇళ్లస్దలాల లబ్దిదారులు నినాదాలతో హోరెత్తించారు.

తేదేపా ఆధ్వర్యంలో ఏఎస్‌పికి ఫిర్యాదు :

టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి వాటపల్లి రమేష్ నేతృత్వంలో ఒక బృందం ఎఆర్

అడిషనల్ ఎస్పీ సత్యనారాయణను ఆశ్రయించారు. మడ అడవుల నరికితి వేతపై వైసీపీ నేతలు మాపై బురద జల్లుతున్నారంటూ ఆ ఫిర్యాదులో ఆరోపించారు. మడ అడవులు నరికి నివేశన స్థలాలకు ఇచ్చే ప్రభుత్వ ప్రయత్నాలపై పర్యావరణ ప్రేమికులు హైకోర్టును ఆశ్రయిస్తే టీడీపీ వాళ్లే కోర్టుకు వెళ్లారంటూ గ్రామస్తుల్లో లేనిపోని అనుమానాలు కల్పిస్తున్నారంటూ ఫిర్యాదు చేశారు. వలంటీర్ల ద్వారా విష ప్రచారం చేయించి తమ నాయకుడైన మాజీ మంత్రి కొల్లు రవీంద్రను నిందించడం సరికాదన్నారు. పార్టీల పరంగా విభేదాలు సృష్టించి ఇప్పటి వరకు వర్గరహితంగా

ఉన్న మా గ్రామంలో వైసీపీ నేతలు వర్గపోరు సృష్టించే విధంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపించారు. గత నాలుగేటళ్లుగా గిలకలదింది వాసులకు నివేశన స్థలాల పంపిణీ విషయమై తీవ్రమైన కృషి చేశామన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో అందరికీ నివాసయోగ్యమైన స్థలాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. కోర్టు కేసుల్లో ఉన్న భూమిని నివేశన స్థలాలుగా ఇస్తే ఇళ్లు కట్టుకునే అవకాశం ఉండదని, అన్ని చోట్ల కొనుగోలు చేస్తున్న మాదిరి మా గ్రామంలో కూడా అవువైన భూమిని కొని నివేశన స్థలాలుగా ఇవ్వాలన్నారు.

కలెక్టర్లు, ఎస్పీలే మా బలం: సీఎం జగన్

(విన్యూస్, అమరావతి) : " నేను ప్రతిసారీ చెప్తున్నాను నా బలం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలే. మీరంతా ఉత్తమ సామర్థ్యం ఉన్న వారిగా గుర్తించాం. పూర్తి నమ్మకం, విశ్వాసం మీపై పెట్టాను. అందుకే మీరే మా బలమని చెప్తున్నాను. కలెక్టర్లు, ఎస్పీలు బాగా పరిపాలన చేస్తే.. ప్రభుత్వం కూడా బాగా పరిపాలన చేసినట్టే" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు కరోనా వైరస్ నివారణలో అద్భుతంగా పనిచేశారని ప్రశంసించారు. క్షేత్ర స్థాయిలో గ్రామ వాలంటీర్, సచివాలయం, ఆశావర్కర్లు, ఏఎన్‌లు, డాక్టర్లు, కానిస్టేబుళ్లు, ఎస్సైలు, పారిశుద్ధ్య కార్మికులు అంతా అద్భుతంగా పని చేశారన్నారు. మంగళవారం స్పందన కార్యక్రమంలో భాగంగా ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " మనం ఇప్పుడు నాలుగో విడత లాక్‌డౌన్‌లోకి అడుగుపెట్టాం. ఇంతకుముందు మనం అనుసరించిన పద్ధతి వేరు. నాలుగో విడత లాక్‌డౌన్లో అనుసరిస్తున్న పద్ధతి వేరు. ఈ విడతలో మనం ఆర్థిక వ్యవస్థను తిరిగి ప్రారంభించాల్సి ఉంటుంది. కోవిడ్ -19 నివారణపై మన దృష్టి పోకుండానే, మరోవైపు ఆర్థిక వ్యవస్థను ప్రారంభించాల్సిన అవసరం ఉంది" అని అన్నారు.

ఎకానమీ పూర్తిగా ఓపెన్ కావాలి

" ఎకానమీ పూర్తిగా ఓపెన్‌కావాలి. కలెక్టర్లు, ఎస్పీలు అందులో భాగస్వామ్యం కావాలి. షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, మతపరమైన కార్యక్రమాలు, సదస్సులు ఇవి తప్ప మిగిలిన చోట అంతా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకుని వాటిని ప్రారంభించాల్సి ఉంది. చిన్న చిన్న దుకాణాల దగ్గరినుంచి ప్రతీదీ ఓపెన్ చేయాలి. రాబోయే రెండు మూడు రోజుల్లో కూడా ప్రజా రవాణా ప్రారంభం అవుతుంది. ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ట్యాక్సీలు, ప్రైవేటు వాహనాలు ప్రారంభం అవుతాయి. తప్పనిసరిగా మాస్క్ ధరించాలి, భౌతిక దూరం పాటించాలి. ఈ రెండూ తప్పనిసరిగా పాటిస్తూ.. అన్నీ ఓపెన్ కావాలి. మనం కోవిడ్-19తో కలిసి జీవించాల్సి ఉంటుంది. కోవిడ్ -19 సోకిన వారిని వివక్షతో చూడ్డం అన్నది సమాజం నుంచి తొలగించాలి. ప్రజల్లో భయాందోళనలను పూర్తిగా తొలగించాలి. కరోనా సోకిన వారిని వివక్షతతో చూడకూడదు. రాబోయే కాలంలో కోవిడ్ రానివారు ఎవ్వరూ ఉండరేమో?. అది వస్తుంది.. పోతుంది కూడా. కోవిడ్ పట్ల భయాన్ని తొలగించాలి. ఈ వైరస్ పట్ల ప్రజల్లో అవగాహన, చైతన్యాన్ని కలిగించాలి.

ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

" ప్రజలు తమకు తాముగా ముందుకు వచ్చి కరోనా పరీక్షలు చేయించుకునేలా చూడాలి. వారు స్వచ్ఛందంగా తమ ఆరోగ్య పరిస్థితి గురించి చెప్పే పరిస్థితి రావాలి. దీన్ని మనం ప్రోత్సహించాలి. పరీక్షలకోసం ఎవర్ని సంప్రదించాలి? ఎక్కడకు వెళ్లాలి? ఎలా పరీక్షలు చేయించుకోవాలన్నది ఎడ్యుకేట్‌చేయాలి?. పరీక్షల సదుపాయాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. రాబోయే రోజుల్లో వైఎస్సార్ విలేజ్, వార్డు క్లినిక్స్‌ను తీసుకొస్తున్నాం. వీటి నిర్మాణం కలెక్టర్ల ప్రథమ పనిగా భావించాలి. అనుమానం ఉన్నవారు అక్కడకువెళ్లి పరీక్షలు చేయించుకుని మందులు తీసుకునే ప్రక్రియ చాలా సాఫీగా సాగిపోవాలి. ప్రజలకు అందుబాటులో టెస్టింగ్ సదుపాయాలను తీసుకు వెళ్లాలి. ప్రజల్లో పూర్తిగా భయాందోళనలను తొలగించాలి. కంటైన్ మెంట్ క్లస్టర్ల పరిధిని తగ్గించుకుంటూ వెళ్లాలి. భౌతిక దూరం పాటించేలా, మాస్క్‌లు ధరించేలా, చేతులు శుభ్రపరుచుకునేలా ప్రజల్లో పూర్తి అవగాహన, చైతన్యం కలిగించాలి" అని తెలిపారు.

ప్రజలు కష్టాల్లో ఉంటే విద్యుత్ ఛార్జీలు పెంచడం దారుణం: చంద్రబాబు

(విన్యూస్, హైదరాబాద్) : ప్రజలు కరోనా కష్టాల్లో అల్లాడుతుంటే విద్యుత్ ఛార్జీలు పెంచడం దారుణమని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మండిపడ్డారు.

దేశంలోని డిస్కమ్‌లకు కేంద్రం రూ.90వేల కోట్ల రాయితీలు ఇస్తే.. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం విద్యుత్ ఛార్జీలు పెంచడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు చంద్రబాబు పిలుపునిచ్చారు.

అన్ని మండలాలు, నియోజకవర్గాల్లో తెదేపా నాయకులు ఇళ్లలోనే ఉంటూ నిరసన దీక్షలు చేయాలని ఆదేశించారు. కరోనా కష్టాలతో ప్రజలు తల్లడిల్లుతుంటే ఆదుకునే చర్యలు చేపట్టకుండా వైకాపా ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి పెనం మీద ఉన్న ప్రజలను పొయ్యిలోకి నెట్టిందని దుయ్యబట్టారు. ఉపాధి కోల్పోయిన పేదల ఊపిరి తీస్తున్నారన్న చంద్రబాబు... ఇది కరెంటు బిల్లులు పెంచే సమయమా అని ధ్వజమెత్తారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రజానీకం ఉంటే.. దొడ్డిదారిన కరెంటు బిల్లులు పెంచడం హేయమైన చర్యగా అభివర్ణించారు. తెదేపా ప్రభుత్వం ఐదేళ్లలో విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు. మళ్లీ తెదేపా అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని కూడా ప్రకటించామన్నారు.

ఎన్నికల ముందు ఓట్ల కోసం విద్యుత్ ఛార్జీలు పెంచమని జగన్ హామీ ఇచ్చారని, ఒక్క ఛాన్స్ అంటూ అడిగి తీసుకుని, తీరా పదవి చేపట్టాక మాట తప్పి ఛార్జీలు పెంచడం దారుణ మోసమన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలని, ఫిబ్రవరి బిల్లుకు సమానమైన బిల్లులనే లాక్‌డౌన్ 3 నెలల్లో కూడా కట్టించుకోవాలని డిమాండ్ చేశారు. శ్లాబులను మార్చే చర్యలకు స్వస్తి చెప్పాలని సూచించారు. నిరసన దీక్షల ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై తెదేపా నాయకులు ఒత్తిడి తేవాలని చంద్రబాబు ఆదేశించారు.

శ్రామిక్ రైళ్లు.. రాష్ట్రాల సమ్మతి అక్కర్లేదు!: కేంద్రం

దిల్లీ: లాక్‌డౌన్ విధించడంతో ఉన్నచోట ఉపాధి కోల్పోయి అవస్థలు పడుతున్న వలస కూలీలను స్వస్థలాలకు తరలించేందుకు శ్రామిక్ రైళ్లు నడిపే విషయంలో కేంద్రం పలు కీలక మార్పులు చేసింది. కూలీలను గమ్య స్థానాలకు చేర్చే శ్రామిక్ రైళ్లకు నడిపేందుకు ఆయా రాష్ట్రాల సమ్మతి అవసరం లేదని రైల్వేశాఖ స్పష్టంచేసింది. కొన్ని రాష్ట్రాలు వ్యవహరిస్తున్న తీరుతో ఈ ప్రామాణికాల్లో మార్పులు చేసింది. బెంగాల్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ వంటి కొన్ని రాష్ట్రాలు తమ వలస కార్మికులతో వెళ్తున్న రైళ్లను అనుమతించడంలేదనే విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శ్రామిక్ ప్రత్యేక రైళ్లు నడిపే విషయంలో గమ్యస్థాన రాష్ట్రాల సమ్మతి అవసరం లేదని రైల్వేశాఖ అధికార ప్రతినిధి రాజేశ్ బాజ్‌పాయ్ తెలిపారు. వలస కూలీల వివరాలను రైల్వేశాఖకు పంపితే తగిన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఇప్పటివరకు పంపే రాష్ట్రం, గమ్యస్థాన రాష్ట్రం ఇరువురు అంగీకారంతోనే వలస కార్మికుల తరలింపు కొనసాగుతోంది. అయితే, తాజాగా హోంశాఖ అనుమతులు ఉంటే స్వరాష్ట్రానికి పంపించే వెసులుబాటు కల్పించేలా మార్పులు చేసింది.

గత కొన్ని రోజులుగా కేంద్రమంత్రులకు, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సీఎంలకు మధ్య వలస కార్మికుల తరలించే విషయంలో సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం కొనసాగుతోంది. వలస కూలీలను తీసుకెళ్లే ఎక్కువ రైళ్లను రాష్ట్రాలు అనుమతించాలని కేంద్రం కోరుతోంది. దీంతో ఆత్మరక్షణలో పడిన రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ రైళ్లను అనుమతించడం మాని కేంద్రంపై ఆరోపణలు చేయడం ద్వారా రాజకీయం చేస్తున్నాయని కేంద్రం మండిపడుతోంది. మరోవైపు, కేంద్రహోంమంత్రి అమిత్ షా కూడా పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీతో మాట్లాడి వీలైనన్ని ఎక్కువ రైళ్లను అనుమతించాలని కోరినట్టు సమాచారం.

ఆగస్ట్ 3 నుంచి ఏపీలో పాఠశాలలు ప్రారంభం: జగన్

(విన్యూస్, అమరావతి) : ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్తను అందించింది. ప్రాణాంతక కరోనా వైరస్ కారణంగా మూతపడ్డ పాఠశాలను ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఆగస్ట్ 3న రాష్ట్రంలోని పాఠశాలన్నీ ప్రారంభించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నాడు-నేడు కార్యక్రమంపై సమీక్షలో భాగంగా పాఠశాలల అభివృద్ధిపై సీఎం ఆరా తీశారు. జులై నెలా ఖరులోగా మొదటి విడతలో చేపట్టిన 15,715 స్కూళ్లలో నాడు-నేడు కింద అభివృద్ధి పనులు పూర్తిచేయాలని సీఎం జగన్ ఆదేశించారు.

ప్రతి పాఠశాలలో 9 రకాల సదుపాలను కల్పించాల్సి ఉందన్నారు. దీనికి సంబంధించి రూ.456 కోట్ల రివాల్వింగ్ ఫండ్ కూడా విడుదల చేశామని తెలిపారు. జులై నెలాఖరు కల్లా అన్ని స్కూళ్లలో పనులు పూర్తి చేసే విధంగా ఆయా జాల్లా కలెక్టర్లు పనులపై ప్రతిరోజూ సమీక్ష చేయాలి సూచించారు. మరోవైపు పాఠశాలల అభివృధి పనుల కోసం సిమెంటు, ఇసుక సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

కొనసాగుతున్న 'అంపన్' తుపాను

(విన్యూస్, అమరావతి) : పశ్చిమ తూర్పు మధ్య బంగాళాఖాతంలో అంపన్ పెను తుపాను కొనసాగుతోందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. గడచిన ఆరు గంటల్లో 14 కిలోమీటర్ల వేగంతో ఉత్తర ఈశాన్య దిశగా ఇది ప్రయాణిస్తోందని తెలిపింది. ఒడిశాలోని పారాదీప్‌కు దక్షిణ దిశగా 570 కి.మీ, పశ్చిమ్‌బంగాలోని డిగాకు దక్షిణ నైరుతి దిశగా 720 కి.మీ దూరంలో ఇది కేంద్రీకృతమై ఉన్నట్లు తెలిపారు. ఉత్తర ఈశాన్య దిశగా వాయువ్య బంగాళాఖాతం మీదుగా ప్రయాణించి రేపు మధ్యాహ్నం బంగాల్-బంగ్లాదేశ్ తీరంలోని హతియా దీవుల వద్ద తీరం దాటే సూచనలు ఉన్నట్టు అధికారులు వివరించారు. తీరం దాటే సమయంలో అత్యంత తీవ్ర తుపానుగా మారే సూచనలు ఉన్నాయని, గంటకు 165 నుంచి 195 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.

ఉప్పాడ తీరంలో అంపన్ ప్రభావం

రేపు తీరం దాటనున్న అంపన్ తుపాను ప్రభావం తూర్పుగోదావరి జిల్లాలోని ఉప్పాడ తీరంలో ముందే కనిపిస్తోంది. రెండ్రోజులుగా వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సముద్ర కెరటాలు ఉవ్వెత్తున ఎగసి తీరాన్ని బలంగా తాకుతున్నాయి. వీటి ప్రభావానికి రహదారికి రక్షణగా వేసిన రాళ్లు ఎగిరి రోడ్డుపై పడుతున్నాయి. రహదారి ధ్వంసమై వాహనాల రాకపోకలకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ఉ

బ్బార, మాయపట్నం, సూరాడపేట, కోనపపుపేటలో రాకాసి అలలు గృహాలపై విరుచుకుపడుతున్నాయి. కెరటాల ఉద్ధృతికి పలు గృహాలు నేలకూలడంతో స్థానికులు భయాందోళనతో పరుగులు తీశారు.

శ్రీకాకుళం జిల్లాలో అధికారులు అప్రమత్తం

శ్రీకాకుళం జిల్లాలోనూ అంపన్ తుపాను ప్రభావం కనిపిస్తోంది. జిల్లా అంతటా దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. అక్కడక్కడ చిరుజల్లులు పడుతున్నాయి. సముద్రతీర ప్రాంతంలో వాతావరణం చల్లబడింది. ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళి మండలాల్లో సముద్రం ముందుకు చొచ్చుకొచ్చింది. గొట్టాబ్యారేజీ నుంచి దిగువకు రెండు గేట్ల ద్వారా వంశధార నదిలోకి నీరు విడుదల చేశారు. ఇప్పటికే కోసి ఉన్న పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ నివాస్ తెలిపారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, సహాయం కోసం 08942-240557 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

రాష్ట్రంలో 2339కి చేరిన కరోనా కేసులు

(విన్యూస్, అమరావతి) : ఆంధ్ర ప్రదేశ్‌లో కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. గడచిన 24 గంటల్లో 9,739 మంది నమూనాలు పరీక్షించగా 57 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్టు వైద్య ఆరోగ్యశాఖ బులిటెన్‌లో తెలిపింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు నమోదైన పాజిటివ్ కేసుల సంఖ్య 2339కి చేరింది.

గడిచిన 24 గంటల్లో చిత్తూరు జిల్లాలో ఒకరు, కర్నూలు జిల్లాలో ఒకరు మృతి చెందారు. దీంతో ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మృతి చెందిన వారి సంఖ్య 52కి చేరింది. ప్రస్తుతం వివిధ కొవిడ్ ఆసుపత్రుల్లో 691 మంది చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు కోలుకుని 1596 మంది కొవిడ్ బాధితులు డిశ్చార్జి అయ్యారు.

V న్యూస్

కరోనా వేళ... పోషకాహారంతో రక్షణ

పలు దేశాల్లో ప్రజల పోషకాహారలోపం వారిపాలిటశాపంలా మారుతోంది. ఇటీవల విడుదలైన ప్రపంచ పోషకాహార నివేదిక– ఆయా దేశాల్లో పౌష్టికాహార లభ్యతలో ప్రాంతాలు, ప్రజల మధ్య తీవ్ర అసమానతలు ఉన్నట్లు ఆ నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా కోరలు సాచిన మహమ్మారి అన్ని వర్గాల ప్రజలపై ఒకే విధమైన ప్రభావాన్ని చూపడం లేదనేది సుస్పష్టం. సహజంగానే పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్న వారిలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల వైరస్ ప్రభావ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. మధుమేహం, స్థూలకాయం వంటి దీర్ఘకాలిక జీవనశైలి సంబంధ వ్యాధులతో పోరాడుతున్న వారిలోనూ వైరస్ ముప్పు ఎక్కువగా పొంచి ఉంది. ప్రపంచబ్యాంకు, ఐరాస ప్రపంచ ఆహార కార్యక్రమం ప్రకారం పౌష్టికాహార లోపం అనేది ప్రజల పనిచేసే శక్తిని, ఆరోగ్యాన్ని, మానవ మేధో సామర్థ్యాన్ని తద్వారా స్థూల దేశీయోత్పత్తిలో 16 శాతంపై ప్రభావాన్ని చూపుతోంది. ఆరోగ్యం, స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యం, లింగపరమైన విచక్షణ, ఇతర సామాజిక నిబంధనల వంటి బహుళ పథకాల సమగ్ర కార్యాచరణతో కూడుకుని ఉన్నదే పౌష్టికాహార కల్పన.

పౌష్టికాహార కల్పన దిశగా 2025 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో భారత్ సహా 88 దేశాలు వెనుకంజలో ఉన్నాయని తాజా ప్రపంచ పోషకాహార నివేదిక వెల్లడించడం క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతోంది. దేశీయంగానూ భారతలో పౌష్టికాహార లభ్యతలో అత్యధిక స్థాయిలో అసమానతలున్నట్లు ఈ నివేదిక గుర్తించడం గమనార్హం. 2012లో జరిగిన ప్రపంచ ఆరోగ్య సదస్సులోనే స్త్రీ, శిశువులు, కౌమారదశలోని బాలబాలికల్లో పౌష్టికాహార కల్పన దిశగా 2025 నాటికల్లా సాధించాల్సిన లక్ష్యాలుగా ఆరు అంశాలపై దృష్టి సారించారు. అయిదేళ్లలోపు చిన్నారుల్లో ఎదుగుదల లోపాన్ని 40 శాతానికి తగ్గించడం, 19 నుంచి 49 ఏళ్లలోపు వయసున్న మహిళల్లో రక్తహీనతను సగానికి తగ్గించడం, తక్కువ బరువున్న శిశువుల జననాన్ని 30 శాతం తగ్గించడం, చిన్నారుల్లో అధిక బరువును తగ్గించడం, ఆర్నెల్లలోపు వయసు శిశువుల్లో తల్లిపాల వినియోగాన్ని పెంచడం, బాల్యంలోని బలహీనత సమస్యలు అయిదు శాతాన్ని మించకుండా చూడటం వంటివి ఆ లక్ష్యాలు. నిర్దేశిత లక్ష్యాలకుగాను భారత్ నాలుగు అంశాల విషయంలో 2025 నాటికల్లా లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితులు లేవని ఈ నివేదిక వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ దశాబ్ది చివరి నాటికి సుస్థిరాభివృద్ధి లక్ష్యసాధనే ఆశయంగా సాగుతున్న క్రమంలో భారత్‌లో పౌష్టికాహారానికి సంబంధించి కొన్ని కీలకమైన సవాళ్లు ముందున్నాయి. స్త్రీలు, చిన్నారుల్లో పౌష్టికాహారానికి సంబంధించి దేశీయంగానే రాష్ట్రాల మధ్య అంతరాలు ఉన్నాయి. పౌష్టికాహార లోపం చిన్నారుల మరణంతోపాటు, వయోజనుల్లో బలహీనతకు, వైకల్యానికి దారితీస్తోంది. దేశంలో అయిదేళ్లలోపు వయసున్న చిన్నారులు పౌష్టికాహార లోపంతో మృత్యువాత పడకుండా చూడాలంటే పోషకాహార కల్పనపై నిరంతర దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఇటీవల నిర్వహించిన జాతీయ సమగ్ర పోషకాహార సర్వే కూడా పోషకాహార లోపం వల్ల చిన్నారుల్లో తలెత్తుతున్న సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించింది.

సేద్యం– సాగు రంగాల్లో ప్రోత్సాహకాలు, వైవిధ్యభరితమైన ఆహార ధాన్యాల వినియోగం, మెరుగైన సమతుల– పోషకాహార సమీకరణకు ప్రభుత్వ సహాయం, ప్రజా పంపిణీ వ్యవస్థ, ఐసీడీఎస్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం వంటి పథకాల అమలు, విధానపరమైన కార్యాచరణలో వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయంతో పౌష్టికాహార సమస్యను అధిగమించవచ్చు. కౌమారదశ బాలల్లో, గర్భిణులు, యువతకు సరైన పౌష్టికాహారాన్ని అందించడం, విచ్చలవిడిగా మార్కెట్‌లో అందుబాటులో ఉంటున్న అనారోగ్యకరమైన చిరుతిళ్లు, పానీయాలను నియంత్రించడం, ప్రజల్లో పౌష్టికాహార సంబంధిత జ్ఞానాన్ని, అవగాహనను మెరుగు పరిచే ప్రయత్నాలను విస్తృతపరచడం వంటి విషయాల్లో ప్రభుత్వాలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. చిన్నవయసులో ఎదురవుతున్న పౌష్టికాహార లోపం ముదిమి వయసు జీవితానికి ప్రమాదకరంగా మారుతోంది. పౌష్టికాహార లోపం మూలంగా ఎదురవుతున్న బహుళ సమస్యలను మనం సరిగ్గా అవగాహన చేసుకోకపోవడంవల్లే పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయి. ఈ సమస్యకు సంబంధించి పలు అధ్యయనాల్లో వెల్లడైన సమాచారాన్ని మదింపు చేసుకోవాలి. ఈ అంశాలను సమాజానికి అందుబాటులో ఉంచాలి. క్షేత్రస్థాయి పరిస్థితులకు సంబంధించిన వాస్తవిక సమాచారాన్ని అందుబాటులో ఉన్న అంగన్‌వాడీలు, ఆరోగ్య కార్యకర్తల నుంచి తెప్పించుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజాగా సవరించి, విడుదల చేసిన ఆవశ్యక పోషక విలువల మార్గదర్శకాలను దేశీయ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలి. రానున్న కాలంలో పోషకాహార లోపం సమస్యను ఎదుర్కోవడానికి, తద్వారా కరోనా వైరస్ వంటి మహమ్మారులతో ఎదురొడ్డి పోరాడటానికి ప్రభుత్వాలు, బాధ్యతాయుతమైన పౌర సమాజం శక్తివంచన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

అక్రమ మద్యం రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు

(విన్యూస్, మచిలీపట్నం) : కరోనా వైరస్ ప్రభావంతో మద్యం దుఖాణాలు మూతపడటంతో మందుబాబుల జీహ్వాను తృప్తి పరిచేందుకు అక్రమార్కులు ధనాశతో తెలంగాణా రాష్ట్రంలో తక్కువ ధరకు మద్యాన్ని కొనుగోలు చేసి వాహనాల ద్వారా జిల్లాలోకి తీసుకుని వచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా అధికధరలకు విక్రయాలు జరుపుతున్నారు. అక్రమ మద్యం నియంత్రణకోసం జిల్లా యస్పీ రవీంద్రనాధ్ బాబు ఆధ్వర్యంలో స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలను ఏర్పాటుచేసి అక్రమం మద్యం, ఇసుక రవాణాను కట్టడి చేయడంలో తనిఖీలను ముమ్మరం చేసి, అక్రమార్కుల ఆగడాలకు కళ్ళెం వేస్తున్నారు. అక్రమ మద్యం జాడలు జిల్లాలో ఏప్రదేశంలోనూ కనిపించరాదని, ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినవారిపై ఖఠినచర్యలకు ఉపక్రమించాలని జిల్లా యస్పీ రవీంద్రనాధ్ బాబు జిల్లాలోగల పోలీసు అధికారులకు, సిబ్బదికి అదేశాలు జారీచేశారు. యస్పీ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను అప్రమత్తం చేస్తూ, నిఘాను మరింత పెంచి నిరంతరం పర్యవేక్షిస్తూ, మద్యందారుల కోసం జల్లెడపడుతున్నారు. తెలంగాణా రాష్ట్రం నుండి జిల్లాలో ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి అక్రమ మద్యం రవాణా చేసినట్లు ఆనవాలు కనిపించినా క్షణమాత్రం ఆలస్యం చేయకుండా చట్టప్రకారం కేసులు నమోదుచేస్తున్నారు.

ఫోటోగ్రాఫర్లకు జగనన్న చేదోడు క్రింద సాయం అందించాలి

(విన్యూస్, మచిలీపట్నం) : కరోనా విపత్కర పరిస్థితుల్లో మన ఫోటోగ్రఫీ మిత్రులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కురుక్షేత్రం లో ధర్మం తరపున పోరాడుతున్న పాండవులకు బాసటగా నిలిచిన సవ్యసాచిలా మన రాష్ట్ర అధ్యక్షులు మాదల రమేష్ మంగళవారం మచిలీపట్నం విచ్చేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఫోటోగ్రఫీ సోదరులను కూడా జగనన్న చేదోడు పథకం క్రింద ఆర్థిక సాయం చేయాలని మన రాష్ట్ర మంత్రివర్యులు పేర్ని వెంకటరామయ్య(నాని) ని కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా చూస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, కన్వీనర్ చొక్కర శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు బి. పార్థసారధి, అధ్యక్షులు చిలంకుర్తి శేషు, ఉపాధ్యక్షులు వాలిశెట్టి కృష్ణమోహన్,సహకార్యదర్సులు పుప్పాల హరి రామ కృష్ణ, పంచకర్ల వాసుదేవరావు, సభ్యులు బండారులంక నాంచారయ్య, హరి, ఫిలిప్ పాల్గొన్నారు. అనంతరం మన ఎమ్‌డిపిడబ్ల్యూఏ, పివిఎస్ఎస్ఏపి న్యాయ సలహాదారులు లంకిశెట్టి బాలాజీని కలిసి రాష్ట్రంలో మన ఫోటోగ్రఫీ సభ్యులు పడుతున్న కష్టాలను వివరించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేలా చూడాలని విన్నవించుకున్నారు.

175మంది వడ్రంగి పనివాళ్లకు నిత్యావసర సరుకులు పంపిణీ

(విన్యూస్, మచిలీపట్నం) : మచిలీపట్నం వడ్రంగి పని వారి సంఘం ఆధ్వర్యంలో లో మంగళవారం 175 మంది వడ్రంగి పనివాళ్ల కుటుంబాలకు80,000 ఖరీదు చేసే నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. 17వ డివిజన్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ సంఘ లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ ద్వారా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గత రెండు నెలలుగా భవన నిర్మాణ కార్మికులు పనులు లేక పోవడం వల్ల పలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో వడ్రంగి పనివారల సంఘం నిధులతో సభ్యులు అండగా ఉండటం అభినందనీయమని బాలాజీ అన్నారు.. ప్రతి వడ్రంగి పని వారికి ప్రభుత్వపరంగా కార్మిక శాఖ నుండి 10,000 ఆర్థిక సహాయం అందించే విధంగా ముందుకు రావాలని బాలాజీ అన్నారు. లాక్ డౌన్ సమయంలో పేద మధ్యతరగతి కి చెందినవారు పలు ఇబ్బందులకు గురవుతున్నారుఅని, పేద మధ్యతరగతి కార్మికులకు దాతలు దాతృత్వంతో సహాయ పడాలని పట్టణ బిసి సంఘ నాయకులు గడ్డం రాజు అన్నారు. తమ సంఘ సభ్యులు నెల సభ్యత్వం నుండి నుండి 80 వేల రూపాయలతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంఘ అధ్యక్ష కార్యదర్శులు కొక్కిలిగడ్డ వడ్డీ కాసులు,కొరగంటి కాంతారావు, అన్నారు.. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు శికినం రాము, కనగాల వెంకటేశ్వరరావు,వంజరపు సూర్యనారాయణ, తాడికొండ రమేష్, అబ్దుల్ వహీద్, పతకమురి రాంబాబు మాదిరెడ్డి బాబా, జి. నారాయణ రావు, లంకిశెట్టి సంతోష్, సిహెచ్ ఆదినారాయణ,శికినం కాళిదాసు,పోతాకమురి రాంబాబు, మచిలీపట్నం గూడూరు గూడూరు పెడన కు చెందిన వడ్రంగి పని వారు పాల్గొన్నారు.

గోల్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వంలో నిత్యావసర సరుకులు పంపిణీ

(విన్యూస్, మచిలీపట్నం) : మచిలీపట్నం చెప్పులు కుటుకొనే 20 మంది చార్మికులకు నిత్యవసర సరుకులను గోల్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై మధు మాట్లాడుతూ కోవిడ్ –19 సహార్దమై చాలమందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, పి రాజు కుమార్, సతీష్ కూమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదకుటుంబాలకు నవకాంతి సోసైటి సాయం

(విన్యూస్, మచిలీపట్నం) : నవకాంతి సోసైటి మచిలీపట్నం వారు కరోనా లాక్‌డౌన్ వలన ఇబ్బంది పడుతున్న దక్షిణ చిరువోల్లంకలో గల 250 కుటుంబాలకు, గణపేశ్వరములో 500 కుటుంబాలకు లంకపల్లిలో 50 కుటుంబాలకు కలక్టరు ఆఫీసులో సూపరింటెండెంట్ నెల్సన్ పాల్ చేతుల మీదుగా సాహాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో సంస్థ జనరల్ సెక్రటరీ మణిలాల్, ట్రజరర్ సునీల్ కుమార్, సభ్యులు పీటర్ సన్, రవి, మణిక్యాలరావ్ తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘనంగా నివాళులు

(విన్యూస్, మచిలీపట్నం) : సిపిఎం పార్టీ వ్యవస్థాపకులు పుచ్చలపల్లి సుందరయ్య 35 వర్ధంతి సందర్భంగా విశ్వనాధపల్లి శాఖ వారి ఆధ్వర్యంలో కొప్పనాతి తాతయ్య, రామ మూర్తి, శీలం నారాయణ రావు, మోహన రావు, శ్రీనివాసరావుని కైలా ఏసుపాదంని,తోట నాంచారయ్య ని,తోట వెంకటేశ్వరరావుని మెండు బాలజీని ఆహ్వానించి వారి చేతుల మీదుగా ఆయన యొక్క చిత్ర పటానిక పువ్వులు,పూల మాలతో ఘన నివాళులు సమర్పించారు . అనంతరం ఎస్సీ కాలనీలో పులిహోర ప్యాకెట్లు పంచి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

కరెంటు బిల్లులపై బిజెపి నిరసన

(విన్యూస్, మచిలీపట్నం) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచిప్రభుత్వ ఆస్తులను విక్రయించటం వంటి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకిస్తూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలను తగ్గిస్తానని చెప్పి ఇప్పుడు జీవనం సాగించడం కష్ట సమయంలో భారీగా చార్జీలు పెంచడం, మీరు ఇచ్చిన హామీలను మరిచి ప్రభుత్వ ఆస్తులను అమ్మటానికి సిద్ధపడినందుకు సిగ్గుచేటని జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి వెంటనే విద్యుత్ చార్జీలను తగ్గించి, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలన్నారు.

కీ॥శే॥ఉడత్తు రామారావు కుటుంబ సభ్యులకు పరామర్శ

(విన్యూస్, మచిలీపట్నం) : మాజీ మంత్రి వర్యులు కొల్లురవీంద్ర 38 వ డివిజన్ లో ఆదివారం నాడు ప్రముఖ వ్యాపారవేత్త ఉడత్తు కిషోర్ తండ్రి కీ॥శే॥ఉడత్తు రామారావుగారు స్వర్గస్తులైనారు కావున మంగళవారం కిషోర్‌ని, కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ ఇంచార్జ్ ఆనంద్, 39 వ డివిజన్ ఇంచార్జి కట్టా అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ

(విన్యూస్, మచిలీపట్నం) : వాసవి క్లబ్ కపుల్స్ సభ్యులు ఎల్ఐసి ఎన్‌డిఎమ్ పేరూరి సూర్యనారాయణ తల్లిదండ్రుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో మచిలీపట్నం పరాస్ పేట సెంటర్ లోని బాల త్రిపుర సుందరి ఫౌండేషన్‌లో పది మంది వికలాంగులకు నిత్యవసర సరుకులు పంచి పెట్టారు. ఈ కార్యక్రమానికి రీజినల్ చైర్మన్ సురేష్ , రీజినల్ సెక్రటరీ రంగనాయకులు, జోన్ చైర్మన్ సతీష్, క్లబ్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ సురేష్, వైస్ ప్రెసిడెంట్ మధు, అనిల్ పాల్గొన్నారు.

నవాబ్ పేట.... దుగ్గనా పల్లె.... గ్రామాల మధ్య ఉన్న వంక నుంచి మట్టి ఇసుక తరలిస్తున్న టిడిపి కార్యకర్తలు

లంచాల మత్తు లో రెవెన్యూ అధికారులు వ్యాపారం చేస్తున్నటిడిపి కార్యకర్తలు

(విన్యూస్, పులివెందుల) : కడపజిల్లా మైలవరం మండలంలోని నవాబుపేట దుగ్గణపల్లె గ్రామాల మధ్య ఉన్న వంక నుంచి 24 గంటలు పాటు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను మట్టిని తరలిస్తున్నారు గత పది రోజుల నుంచి రాత్రి పగలు తేడా లేకుండా మట్టిఈశుకను వేరే గ్రామాలకు తరలిస్తున్నారు వంక నుంచి మట్టిని ఇసుకను తరలించాలి అంటే ముందుగా రెవెన్యూ అధికారులతో అనుమతి తీసుకొని గవర్నమెంట్ కు తగిన డబ్బులు చెల్లించి రవాణా చేసుకోవాల్సి ఉంది.అయితే ఆ టిడిపి కార్యకర్తలు కు ప్రభుత్వంతో అనుమతి తీసుకొనే ఆలవాటు లేదు ఎందుకంటే.గత 5 సంవత్సరాల నుంచి ఆ వంక నుంచి వేల కొలది ట్రాక్టర్ల తో అక్రమంగా మట్టిని ఈసుక ను భారీగా ఆక్రమ రవాణా చేశారు లక్షల కొలది డబ్బులు సంపాదించారు.ఆ టిడిపి కార్యకర్తలు లక్షాధికారులు అయ్యారు ప్రతిరోజు 30 నుంచి 50 ట్రాక్టర్లకు ఈటాచి.ద్వారా మట్టిని ఈసుకను చిన్న కోమెర్లా పెద్ద కొమేర్లా నవాబు పేట తలమంచీ పట్నం తదితర.గ్రామాలకు దూరాన్ని బట్టి ఒక్కొక ..ట్రాక్టర్లు కు500 రూపాయలు నుంచి 1000 రూపాయల వరకు మట్టిని ఈసుకాను ఆమ్ము తూన్నరు ఇంత జరుగతున్నా కూడా.రెవెన్యూ.ఆధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు అన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి ఎందుకంటే రెవెన్యూ అధికారులు కు భారీగా ముడుపులు అందాయని విమర్శలు భారీగా వినిపిస్తున్నాయి రెవెన్యూ అధికారులు కళ్ళుండి గుడ్డి వానిలా వ్యవహరిస్తున్నారు. దీంతో టిడిపి కార్యకర్తలు దర్జాగా 24 గంటల పాటు మట్టిని తరలిస్తూ లక్షాధికారులుఅవుతున్నారు దేవుడిచ్చిన ప్రకృతిని నాశనం చేస్తూ వారు భారీగా డబ్బులు సంపాదించుకుంటున్నారు అన్న విమర్శలు భారీగా ఉన్నాయి లాభార్జన తప్ప ప్రజల అవసరాలువారికి పట్టవు దాల్మియామైనింగ్ పైపులకు దగ్గర్లో ఉన్న వంకనుంచి మట్టిని ఇసుకను తరలిస్తున్నారు టిడిపి కార్యకర్తలు వంకలో ఐదు నుంచి పది మీటర్ల లోతు గుంతలు ఏర్పడ్డాయి మట్టిని ఇసుకను తరలించే ట్రాక్టర్ డ్రైవర్లు మైనర్లు కావడం విశేషం ఆ మైనర్ డ్రైవర్లు మద్యం మత్తులో జోరుగా అతి వేగంగా ట్రాక్టర్లను తోలుతూగ్రామాల్లో ఉన్న ప్రజలను భయ్యంతో భతికేల చేస్తున్నారు ఆయా గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమని జీవిస్తున్నారు ఎక్కడ ఈ డ్రైవర్లు ఆక్సిడెంటు చేస్తారన్న భయంతో ప్రజలు బతుకుతున్నారు వంకలో. భూగర్భ జలాన్ని తగ్గించే పనిలో టిడిపి కార్యకర్తలు ఉన్నారు తెలుగు తరగతులు ప్రతిపక్షంలో ఉన్న కూడా అధికారపక్షం కన్నా మేము అన్నిట్లో ఎక్కువ అనే విధంగా ఉన్నారు టిడిపి కార్యకర్తలు ప్రతిపక్షంలో ఉన్న కూడా అధికార పక్షంలో ఉన్నట్లుగా వ్యవహస్తున్నారు మైలవరం తహసిల్దార్ శివ రామాయ్య ను వివరణ కోరగాఅది మాకు సంబంధం లేదు గ్రామపంచాయతీ కి సంబంధం ఉంటుందని సమాధానం చెప్పారు దీనిపై ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి వివరణ కోరమని ఉచిత సలహా ఇచ్చాడు.

తహసీల్దార్ వాహనంలో జాతీయజండాల తిరకాసు

కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని స్థానికుల ఆవేదన

(విన్యూస్, అవనిగడ్డ) : భారత జాతీయ జెండా దేశానికి గర్వకారణం. భారతీయులు అందరూ గౌరవించే పతాకం. ఆ నిబద్ధతను శ్రద్ధాసక్తులతో నిర్వహించటం ప్రత్యేక బాధ్యత. జాతీయ దినోత్సవాలు, ప్రభుత్వ వేడుకలు, ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ జాతీయ జండా ఎగురవేయటం జరగుతోంది. జాతీయ జెండాను ఉపయోగించే సందర్భాల్లో పాటించే పద్ధతుల్లో జరిగే పొరపాట్లు, తప్పులు, ఉల్లంఘనలకు సంబంధించిన వార్తలు తరచుగా చూస్తుంటాము.కానీ దురదృష్టవశాత్తు కొద్దిమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా జాతీయపతాకానికి సైతం అవమానాలు తప్పడం లేదు.

అందులో భాగంగా నియోజకవర్గ ప్రధాన కేంద్రం అవనిగడ్డ లోని మేజిస్ట్రేట్ హోదా పొందిన తహసీల్దార్ సైతం ఫ్లాగ్ కోడ్ విషయంలో సైతం నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్యప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన అధికారి ఈవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై ప్రజలు అసంతృప్తి ని వ్యక్తం చేస్తున్నారు .దేశ సార్వభౌమాధికారాన్ని చాటిచెప్పే జాతీయజండాను అవనిగడ్డ తహసీల్దార్ తన వాహనం లోపలి భాగంలో తన ఎదురుగా నే ప్రదర్శనగా ఏర్పాటుచేయబడిన 2 జాతీయజండాలలో ఒక జాతీయజండాను తిరగేసి ఏర్పాటుచేయడం విమర్శలకు కారణమవుతున్నది ఫ్లాగ్ కోడ్ (ప్రైవేన్షన్ ఆఫ్ ఇన్సల్ట్ టు నేషనల్ హనర్ యాక్ట్ 1971,) నిబంధనలననుసరించి జాతీయజండాలోని కాషాయం రంగు ఆకాశం వైపు తెలుపు,ఆకుపచ్చ వర్ణాలతో జాతీయజండా రూపొందింపబడి ఉంటుంది.కానీ తహసీల్దార్ వాహనం లో ఏర్పాటుచేయడి న రెండు జాతీయజండాలు విభిన్నంగా ఏర్పాటు చేయబడివుండటం విమర్శలకు కారణమవుతున్నది.ఇప్పటికైనా అధికారులు జాతీయ జండాల ఏర్పాటులో ఫ్లాగ్ కోడ్ నిబంధనలననుసరించి జాతీయజండా ప్రతిష్ఠను కాపాడాలను స్థానికులు కోరుతున్నారు.

నిరుపేద గిరిజన కుటుంబాలకు చేయూత

బియ్యం,నిత్యావసర వస్తువులు పంపిణీ

మాజీ రాష్ట్రపతి నీలం.సంజీవ రెడ్డి జయంతి

(విన్యూస్, కోట) : కోట మండలం లోని గిరిజన కుటుంబాలకు తమ వంతు చేయూత గా, కరోనా లాక్ డౌన్ లో నిరుపేద లకు అవసరమైన సహకారాన్ని ఎం. వి.రావు.ఫౌండేషన్ మరియు శంకర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి గారు ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి గా, లోకసభ సభాపతి గ చిరస్మరణీయమైన సేవలు అందించిన మహోన్నోత వ్యక్తి నీలం సంజీవరెడ్డి అని ఆయన జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మన దేశం లో అతిపెద్ద నాయకునిగా సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందిన వారి జయంతి నీ ఎం వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు నిర్వహించటం ,స్వర్గీయ ముప్పవరపు.వేంకటేశ్వర రావు పేరిట ఏర్పాటు చేసిన సేవా సంస్థ ద్వారా పేదలకు గత 12సంవత్సరాల 5 నెలలుగా నిరాటకం గా ప్రజల కోసం విద్య, వైద్య పరంగా సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందిన సంస్థ ఎం వి రావు ఫౌండేషన్ అని జిల్లా వ్యాప్తంగా గుర్తింపు అందుకున్నారు.

కామ్రేడ్ సుందరయ్య కు ఘన నివాళులు

(విన్యూస్, వెూపిదేవి) : భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన అమరజీవి ఆదర్శమూర్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని పలువురు పేర్కొన్నారు పుచ్చలపల్లి సుందరయ్య 30వ వర్ధంతి మన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని నాగయ్య తిప్పా చిరువోలు ఉత్తర చిరువోలు లంక పెదకళ్ళేపల్లి మెరక న పల్లి కపో చి గాని లంక గ్రామాలలో నిర్వహించారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బండి ఆదిశేష ఆధ్వర్యంలో నాగయతిప్పా పో చి గాని లంక గ్రామాలలో అమర స్థూపాల వద్ద అరుణ పతాకాన్ని ఎగరవేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు కృష్ణా ఉపాధ్యక్షులు సేలం నారాయణరావు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గ్రామ శాఖ కార్యదర్శి లు విశ్వనాధపల్లి రాజారావు బెజవాడ నాగేశ్వరరావు వంగల నాంచారయ్య ఎర్రం శెట్టి సునీల్ ఎన్న శ్రీనివాసరావు సిరివెళ్ల రాజశేఖర్మద్దాల వెంకటేశ్వరరావు గరికిపాటి నాగేశ్వరరావు మరిదు మధుసూదనరావు మరిదు యేసు దిడ్ల కోటేశ్వరరావు కంచర్ల కోటేశ్వరరావు బొమ్మిడి హనుమంతరావు పత్తిపాటి శ్రీనివాస రావు రమేష్ తదితరులు పాల్గొన్నారు తొలుతగా సౌందర్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

సొంతపిన్ని తో అక్రమ సంబంధం - భార్య హత్య

-సంఘటన లో నిందితుల అరెస్టు

(విన్యూస్, వెూవ్వ) : సొంతపిన్ని తో అక్రమ సంబంధం కొనసాగిస్తూ కట్టుకున్న భార్యను హత్యచేసిన సంఘటన లో నిందితులను అరెస్టు చేసినట్లు కూచిపూడి ఎస్ ఐ హాబీబ్ బాషా మంగళవారం విలేకరులకు తెలిపారు.స్టేషన్ పరిధిలోని నిడుమోలు గ్రామ పరిధిలో ఈనెల 6 వతేదీన వివాహిత అనుమానాస్పద మృతిగా నమోదైన కేసుకు సంబంధించి పోలీసు విచారణ లో హత్య కేసుగా నమోదైనట్లు తెలిపారు. మృతురాలి భర్త కోట దుర్గారావు తన సొంత పిన్ని తో అక్రమ సంబంధం కొనసాగించడం తో అనుమాన%శీ% వచ్చి భార్య దుర్గ ప్రశ్నించడం తో ఈ నెల 6వతేదీన భార్య దర్గ నిద్రిస్తున్న సమయంలో గొంతు నులిమి చంపడం దానిని ఆత్మహత్య గా ప్రచారం చేయడం తో అనుమానాస్పద మృతికేసుగా నమోదు చేయడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు.కానీ మృతురాలి పోస్టుమార్టం నివేదిక ఆధారంగా రహస్య విచారణ చేయగా దుర్గారావు అక్రమ సంబంధం బయటపడినట్లు దీనిపై మృతురాలి భర్త ను అదుపులోకి తీసుకుని మరింత ముమ్మరం గా దర్యాప్తు చేయగా దుర్గను హత్య చేసినట్లు ముద్దాయి నిజ%శీ% వప్పు కున్నట్లు ఇందుకు సహకరించిన ముద్దాయి కుటుంబీకులు శ్యామల, రామస్వామి, పోతురాజు యాదమ్మలను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచినట్లు ,అక్రమ సంబంధం కొనసాగించిన ఎల్లమ్మ పరారీలో ఉన్నట్లు త్వరలో అరెస్టు చేస్తామని ఎస్ ఐ తెలిపారు.

అధిక విద్యుత్తు బిల్లుకు నిరసనగా సీఎం రమేష్ దీక్ష

(విన్యూస్, ప్రొద్దుటూరు) : రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు అధిక విద్యుత్తు బిల్లులకు నిరసనగా పొట్లదుర్తి లో తన స్వగృహంలో రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ స్వగృహంలో దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దీక్ష చేపట్టనన్నారు. లాక్ డౌన్ నేపథ్యంలో పనులు లేక తిండి జరగక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం వారిపై అధిక విద్యుత్ చార్జీలతో బిల్లులు చెల్లించాలని భారం మోపడం సరికాదన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను విక్రయించడానికి జీవోను విడుదల చేయడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు .అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచే కార్యక్రమం చిత్తశుద్ధితో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ణాటి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర ప్రదేశ్ వలస కార్మికులను స్వస్థలాలకు చేర్చాలి:ఆరేటి

(విన్యూస్, పొన్నూరు) : లాక్ డౌన్ నేపథ్యంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం నుంచి భవన నిర్మాణం, తదితర పనులు నిమిత్తం పొన్నూరు వచ్చి చిక్కుకున్న వారు అనేక మంది ఉన్నారని వారందరిని గమ్య స్థలానికి చేర్చాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంగళవారం పొన్నూరు తహశీల్దార్ డి.పద్మ నాభుడికి వినతిపత్రం అందజేశారు.వీరిలో ఏ ఐ టి యు సి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు, సీపీఐ ఎం ఎల్ నాయకుడు గోగినేని పరుసురామయ్య,ఎస్.రమేష్,నిమ్మకాయల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.ఇప్పటికే పట్టణంలో చిక్కుకున్న బీహార్, జార?ండ్, ఒరిస్సా రాష్ట్రాల వలస కార్మికులను గమ్యానికి చేర్చబడ్డారని అందుకు తహశీల్దార్ పద్మనాభుడు కు ఆరేటి రామారావు ధన్యవాదాలు తెలిపారు. అలాగే వీరిని కూడా క్షేమంగా గమ్యానికి తరలించాలని కోరారు. గత55 రోజులుగా కరోనా లాక్ డౌన్ కారణంగా పనులు లేక పూట గడవని స్థితిలో బ్రతుకు భారంగా మారిందన్నారు.

52వ రోజుకు చేరిన మానవతా సంస్థ సేవా కార్యక్రమాలు

(విన్యూస్, కలిదిండి) : కలిదిండి లో మంగళవారం నాటికి 52 వరోజుకి చేరాయి. ఆర్థిక సహాయం చేసిన దాత దుర్గా చిన వెంకన్న జ్ఞాపకార్థం వీరి కుమారులు పెద్దిరాజు, వెంకటరత్నం వీరు గత రెండు రోజులుగా కూడా మానవత సంస్థ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేశారు. మానవత సంస్థ తరపున ధన్యవాదములు తెలిపారు. కరోనా లాక్ డౌన్ సందర్భంగా కలిదిండి, కోరుకొల్లు గ్రామాల చెక్ పోస్టు, ఆసుపత్రులు, సెంటర్లో నిరంతరం సేవలు చేస్తున్న పోలీస్, వైద్య సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు, వాలంటీర్ లకి మజ్జిగ, చక్కర కేళి పండ్లు ని అందజేశారు. ఈ కార్యక్రమం లో సంస్థ సభ్యులు చైర్మన్ పెటేటి వివేకానంద, అవేర్నెస్ పర్సన్ ప్రత్తి శ్రీనివాసరావు , మారుబోయిన రత్నారావు, మావులూరి బాబురావు, చిట్టూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ప్రభుత్వం లాక్ డౌన్ పెంచిన కారణంగా ఈ నెలాఖరు 31వరకు మానవత సంస్థ సేవలు కొనసాగిస్తామని చైర్మన్ వివేకానంద తెలిపారు.

కావలిలో జర్నలిస్టు కాలని ఏర్పాటు నిర్ణయం హర్షణీయం

(విన్యూస్, కావలి) : కావలిలో జర్నలిస్టు కాలని ఏర్పాటు చేయాలనేది తన చిరకాల స్వప్నమని ప్రకటించిన యం.యల్.ఏ.రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అభినందనీయులని దళిత, గిరిజన రచయితల సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, కాలమిస్టు డాఎఎ యస్. బాబూరావు ఒక ప్రకటనలో తెలియచేసారు. చాలీచాలని జీతాలతో తమ ప్రాణాలను, కుటుంబాలను పణంగా పెడుతూ, సమాజసేవకు అంకితమైన జర్నలిస్టులకు సొంత ఇల్లు ఏర్పాటు చేయాలని కావలిలో ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలలో పనిచేస్తున్న పాత్రికేయులందరికీ ఇళ్ళస్థలాలు పక్కా గృహాలు ఇప్పించి, జర్నలిస్టు కాలని ఏర్పాటు చేస్తామని యం.యల్.ఏ. తీసుకున్న నిర్ణయం సముచితమని ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు డా॥ యస్.బాబూరావు వివరించారు. అక్రిడేషన్తో నిమిత్తం లేకుండా పాత్రికేయులందరికీ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని యం.యల్.ఏ. రామిరెడ్డికి ఆయన విజ్ఞప్తి చేసారు.

పేదలకు అండగా ఎప్పుడు వైఎస్ఆర్సిపి ఉంటుంది. -కోడూరి శ్రీను

(విన్యూస్, పెడన) : కరోనా వైరస్వల్ల లాక్ డౌన్ నేపథ్యంలో నిరుపేదలకు ఉపాధి కోల్పోతున్నారని వారికి అండగా తమ పార్టీ కార్యకర్తలు ఎప్పుడు అండగా ఉంటారని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ నాయకుడు కోడూరి శ్రీనివాస్ అన్నారు ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జోగి రమేష్ గారి ఆదేశాల మేరకు పురపాలక సంఘ మాజీ కౌన్సిలర్ కటకం ప్రసాద్ గారి నేతృత్వంలో ఆరు మరియు ఏడు వార్డులలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో కటకం నాగ కుమార్ బాబూలాల్ ప్రతాప్ మహంకాళి రావు ప్రసాదు తదితరులు ఉన్నారు.

ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి కి ఘనంగా సన్మానం

(విన్యూస్, పులివెందుల) : కరోనా వైరస్ వ్యాప్తి కట్టడికి విధించిన లాక్ డౌన్ సమయంలో వేంపల్లిలో విధులు నిర్వహించినా పోలీసులకు , ఐఐఐటీ సెక్యూరిటీ సిబ్బందికి, ఆర్టీసీ కార్మికులకు దాదాపు రెండు నెలలు నిరంతరాయంగా భోజనాలు అందించిన వేంపల్లె ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.ఎస్ రమణారెడ్డిని మంగళవారం వేంపల్లి పోలిసు స్టేషన్ నందు సీఐ జి. వెంకటేశ్వర్లు మరియు పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనను అభినందించారు.

టైలర్ లకు వరప్రసాద్ రెండో విడత నిత్యావసరాల వితరణ

సేవాభావంలో పులివెందుల వాసులకు ఎవరూ సాటిరారు: DSP. వాసుదేవన్.

(విన్యూస్, పులివెందుల) : కోవిడ్ - 19 , లాంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు, ఆపత్కాల సమయంలో పేదలకు సహాయ సేవా కార్యక్రమాలు చేయడంలో పులివెందుల వాసులు ఎప్పుడూ, ముందుంటారని, వారి సేవా స్ఫూర్తి దేశానికే ఆదర్శమని , పులివెందుల డిఎస్పి వాసుదేవన్ పేర్కొన్నారు.

పులివెందుల పట్టణంలో ని స్థానిక పాత బస్టాండ్ లోని రమణప్ప నర్సరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒక సేవా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి.ఎస్.పి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వరప్రసాద్ సొంతనిధులతో నిరుపేద టైలర్లుకు 40 మందికి, రెండో విడత అందజేసిన నిత్యావసర సరుకులను , ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో వైయస్ మనోహర్ రెడ్డి స్ఫూర్తిగా వరప్రసాద్ వివిధ సామాజిక వర్గాలకు, చేతివృత్తుల వారికి పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తు%శీ%డడం అభినందనీయమని ప్రశంసించారు.

నిరుపేద టైలర్లను గుర్తించి, రెండో విడత తమకు చేయూతన%శీ%దించిన వరప్రసాద్ కు పట్టణ టైలర్ల సంఘం నాయకులు శివారెడ్డి, బాదుల్లా ,శివ శంకర్ ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ మేనేజర్ హాల్ గంగాధరరెడ్డి, కోడి రమణ , ఓతూరు రసూల్ , వికలాంగుల సంఘం రఘునాథరెడ్డి, స్నేహిత అమృత హస్తం రాజు,వైయస్సార్ టి ఎఫ్ నాయకులు సి కే వెంకట నాథ్ రెడ్డి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ చెన్నారెడ్డి,కౌన్సిలర్ అభ్యర్థులు బ్రాహ్మణపల్లె మహేష్, సిద్దయ్య, కిషోర్, బాక్రాపురం రాజా, డేనియల్, కొండలరావు, పార్టీ నాయకులు రవిశంకర్,నిమ్మకాయల రవి, చంద్రమౌళి, రాజేష్, మస్తాన్, రవి, ప్రదీప్, సంపత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వి స్మార్ట్ యాడ్స్

Insurance
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

LOANS
HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్.. సంప్రదించండి 9848667347

LOANS
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

మస్కిటో డోర్స్&విండోస్ చక్రిస్
మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిన్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

తక్కువధరకే ప్రకటనలు
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

LOANS
BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT: 9491624334

అమ్మబడును
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్షిప్లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

కనుమరుగవుతున్న పాత్రికేయ విలువలు

-యూనియన్లు, ప్రెస్‌క్లబ్‌ల పేరిట వసూళ్లలో కొందరు!

-నిన్న యూనియన్‌పై ఫిర్యాదు...నేడు ఓ ప్రెస్‌క్లబ్ ప్రతినిధులపై ఎఫ్ఐఆర్!!

(విన్యూస్, మచిలీపట్నం) : సమాజంల్ ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే మన ప్రజాస్వామ్య దేశంలో కొందరు పాత్రికేయుల స్వార్థం అవినీతి అక్రమాల కారణంగా నిజాయితీగా వ్యవహరించే పాత్రికేయులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వుంటూ నిస్వార్థంగా సేవాలందించాల్సిన పాత్రికేయులు కొద్ది మంది సమాజంలోని ప్రజా సమస్యలను గాలికొదిలేసినట్లుగా కొద్ది మంది అవినీతి అధికారులకు రాజకీయ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తూ సామాజిక, ఆర్థిక స్వప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సమాజంలోని సమస్యలను మిడియద్వారా వెల్లడి చేసి పరిష్కారానికి కృషి చేయాల్సిన కొద్ది మంది పాత్రికేయులు స్వంత ఆర్థిక ప్రయోజనాలకు అనుగుణంగా వార్త కథనాలు వెలువరించడంతో పాత్రికేయవిలువలు కనుమారుగవుతున్నాయని అదే వృత్తిలోని పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతేకాక ప్రెస్ క్లబ్ లు, యూనియన్‌ల పేరుతో సంఘాలు ఏర్పాటు చేసి పాత్రికేయుల సంక్షేమానికి కృషిచేయవలసిన ఆయా యూనియన్, క్లబ్‌ల ప్రతినిధులు తమకు అనుకూలమైన వారికే సంఘ సభ్యత్వంలు కట్టబెడుతున్నారని తోటి పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘ నిబంధనలకు సభ్యుల సంక్షేమాలకు కృషి చేయకుండా స్వంతనిధులు సమకూర్చుకునేందుకు ప్రాధాన్యతనివ్వడం, కరోనాకాలంలో సైతం పేద పాత్రికేయులను విస్మరించి నిత్యావసర కిట్‌లను సైతం క్లబ్ ప్రతినిధులే పొందడం, వారి అనుయాయులకు, వారి పత్రికా కార్యాలయాల్లోపనిచేసే వారి పేరుల మీద పొందడం, దీంట్లో కుల సమీకరణాలు తెరమీదకు రావడం వంటి సంఘటనలు చోటుచేసుకోవడంతో పేద పాత్రికేయులు సైతం వీరి తీరుపై అసంతృప్తి ని వ్యక్తం చేస్తున్నారు.

మొన్న యూనియన్‌పై ఫిర్యాదు..నిన్న ప్రెస్‌క్లబ్ ప్రతినిధులపై ఛీటింగ్ కేసు

జిల్లాలో ఇప్పటికే ఒక గుర్తింపు పొందిన పాత్రికేయ యూనియన్‌పై సభ్యులు ఫిర్యాదు చేయడంతో పాటు అవనిగడ్డలో సైతం ఒక ప్రెస్ క్లబ్ ప్రతినిధులతో కూడిన 4గురు పాత్రికేయుల పై కూడా చీటింగ్ కేసు నమోదు కాబడటం పలు విమర్శలకు తావిస్తున్నది. ఇంతేకాక చీటింగ్ కేసు నమోదుకాబడిన మరో ప్రముఖ ఛానల్ పాత్రికేయుడిపై కూడా మరో సారి కేసు నమోదు కావడం సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ రిజిస్ట్రేషన్‌లు బెదిరింపులు ప్రయివేట్ పంచాయతీ లు,అక్రమ రవాణా లు వంటి అసాంఘిక కార్యక్రమాల నిర్వహణ లకు సంబంధించి తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్న తరుణంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేర కేసులు నమోదు కావడం కొద్దిమంది పాత్రికేయుల తీరు విమర్శనాత్మకంగా మారింది.ఇప్పటి కైనా ఆయా యాజమాన్యాలు సైతం పాత్రికేయుల నియామకం కు సంబంధించి పూర్తి స్థాయి పరిశీలనతో సామాజిక దృక్పథంతో వ్యవహరించే పాత్రికేయుల ను ఎంపికచేసుకుని పాత్రికేయవిలువలను పరిరక్షణ కు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

దూదేకుల మీరావలి సేవలు అభినందనీయం: చైల్డ్ రైట్స్ కమిషనర్ పద్మలత

(విన్యూస్, పిడుగురాళ్ల) : గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండల పరిధిలోని కొండవోడు గ్రామంలో మంగళవారం దీనమ్మ అండ్ రూరల్ సొసైటీ మీరావాలి మిత్ర బృందం అధ్యక్షులు బుర్రి రాంబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సెల్ కార్య వర్గ సభ్యులు మీరావాలి గారి ఘన సన్మాన కార్యక్రమానికి చైల్డ్ రైట్స్ కమిషనర్ పద్మలత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని ఆమె అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషిస్తున్నామని తెలిపారు ప్రజల ఆకలి తీర్చే కార్యక్రమం ఎంతో గొప్ప కార్యక్రమాన్ని ఆమె తెలిపారు.దూదేకుల మీరావలి సేవలు అభినందనీయమని ఆమె తెలిపారు. అలానే ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అధితిగా పిడుగురాళ్ల రూరల్ సిఐ రత్తయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం చేసే ప్రతి కార్యక్రమం గౌరవంగా ఉంటుంది అన్నారు. కరోనా నేపథ్యంలో ప్రజల కోసం ప్రతి నిమిషం పాటు పడతాం అన్నారు. ఈ సందర్భంగా దీనమ్మ అండ్ రూరల్ సొసైటీ అధ్యక్షులు గరికపాటి శంకర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చే కార్యక్రమంలో భాగంగా ఐదు రోజుల పాటు కొండమోడు గ్రామంలోని ప్రజలందరికీ కూడా 20 లక్షల రూపాయలతో రైస్ బ్యాగ్ నిత్యావసర సరుకులు కూరగాయలను గుంటూరు జిల్లా బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు దూదేకుల మీరావాలి ఆధ్వర్యంలో నిర్వహించిన సందర్భంగా కొండమోడు గ్రామం తరుపున ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా కరోనా నేపథ్యంలో ప్రజలకు సేవలందించిన సందర్భంలో పోలీస్ శాఖ తరపున పిడుగురాళ్ళ రూరల్ సీఐ రత్తయ్య ని కొండమోడు గ్రామంలోని 20 మంది వాలంటీర్లకు పారిశుద్ధ్య కార్మికులకు ఏఎన్ఎంలకు ఆశా వర్కర్లకు అంగన్వాడి టీచర్లకు మెమెంటో లను ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సభ్యులు దూదేకుల మీరావాలని దీనమ్మ అండ్ రూరల్ సొసైటీ అధ్యక్షులు గరికపాటి శంకర్రావు కొండమోడు మీరావలి మిత్రబృందం ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు.అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాది రుతు బెనిన్ సభ అధ్యక్షులు ఆదూరి ఇమ్మానియేల్ రాజు మాజీ ప్రధాన ఉపాధ్యాయులు సంగీత రావు దళిత నాయకులు అశోక్ కొండమోడు మీరావాలి మిత్ర బంధం అధ్యక్షులు బుర్రి రాంబాబు జిల్లా వైసిపి ఎస్సీ సెల్ నాయకులు మన్నేపల్లి మాణిక్యాలరావు జోసెఫ్ అనిల్ మహేష్ జల్లి శివ జానీ భాష శ్రీను భాష ప్రకాష్ డేవిడ్ కలపాలి రవి వలింటర్లు నాగార్జున బుల్లి బాబు సైదా జ్యోతి తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ బిల్లులు స్లాబ్ మార్చి పెంచిన ఛార్జీలను తగ్గించాలి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్నా అమర సైదారావు

(విన్యూస్, పిడుగురాళ్ల) : ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్నా అమర సైదారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా మహమ్మారి విజృంభిస్తున్నా వేళ రాష్ట్ర ప్రజలందరూ పనులు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో సామాన్య ప్రజానీకంపై రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లుల శ్లాబ్ మార్పు చేయడం వలన విద్యుత్ చార్జీలు భారీగా పెరిగినందున నిరుపేద ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను ,విలువైన ఆస్తులను అమ్మకానికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత , ప్రజా వ్యతిరేక నిర్ణయాలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది .ఈ కార్యక్రమంలో కారంపూడి మండల అధ్యక్షులు గొంట్ల ఖాదర్ బాబుగారు ,పార్టీ సీనియర్ నాయకులు పువ్వాడ శ్రీనివాసరావు, శెట్టి హనుమంతరావు, తోట రంగారావు , గుప్త శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు .

అకాల వర్షంతో దెబ్బతిన్న ఇల్లు,మామిడి,బొప్పాయి తోటలు

(విన్యూస్, మర్రిపాడు) : మండలంలో పలు గ్రామాలలో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం తో పడమటి నాయుడుపల్లి,గంగపాలెం ,చుంచులూరు,బ్రహ్మణపల్లి,నాయి నేనీగుంట గ్రామాలలో కొంత నష్టాన్ని మిగిల్చింది. ఈదురుగాలులతో కూడిన వర్షానికి పత్తి, మిర్చి, నేలకొరిగాయి. మామిడి,బొప్పాయి తోటల్లో కాయలు నేలరాలాయి. ఇండ్ల రేకులు లేచిపోగా, ఇండ్లు కూలిపోయాయి. చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పడమటి నాయుడు పల్లి కి వెళ్లే రహదారి కేతమన్నేరు వాగు వద్ద నిర్మించిన బ్రిడ్జ్ కృంగి పోయింది. రాకపోకలకు ఇబ్బందిగా మారింది నాయుడు పల్లి గ్రామంలోని షేక్ షబ్బీర్ వడ్లమిల్లు రేకులు పూర్తిగా లేచిపోయి పక్కనే ఉన్న చెట్టుకు తగులుకొని వ్రేలాడు తున్నాయి అవి ప్రమాదకరంగా ఎప్పుడు పడతాయో తెలియదు మరికొందరి ఇళ్ల రేకులు పైకి ఎగిరి పోయి మొండి గోడలు కనపడుతున్నాయి అసలే కరోనతో కృంగి పోతున్న గ్రామస్తులకు అకాల వర్షం ఫైర్ల మీదే పగపట్టింది

అనుకుంటే గృహాలమీదికి గురి పెట్టింది అని గ్రామస్తులు నివ్వెరపోతున్నారు.

అధికారులు తమ గ్రామాలను పరిశీలించి జరిగిన నష్టాన్ని కనిపెట్టి కరోన కర్ఫ్యూ తో కష్టాలను ఎదుర్కొంటున్న మాకు తగిన న్యాయం చేయాలని నష్టపోయిన గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. పడమటి నాయుడు పల్లి గ్రామంలో వర్షానికి నష్టపోయిన మామిడి,బొప్పాయి తోటలను,పడిపోయిన రేకుల ఇళ్లను సందర్శించారు.

అధిక విద్యుత్ బిల్లులతో సామాన్యుడి నడ్డి విరిచిన ప్రభుత్వం :పరాశరం

(విన్యూస్, పొన్నూరు) : అధిక విద్యుత్ బిల్లులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరిచిందని భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా ఉపాధ్యా క్షురాలు పరాశరం రంగవల్లి అన్నారు.ఈ విషయమై మంగళవారం పొన్నూరు లోని ఆమె స్వగృహంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోన లాక్ డౌన్ నేపథ్యంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురుకొంటున్న సమాన్యులపై అధిక విద్యుత్ చార్జీలు వేయడాన్ని రంగవల్లి తీవ్రంగా ఖండించారు.మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా ప్రభుత్వం



వైఖరి ఉందని ఆమె పేర్కొన్నారు.అధిష్టానం పిలుపు మేరకు ఎవరి ఇళ్లల్లో వాళ్ళు ఉండి నిరశన తెలపాలని కోరారు.విద్యుత్ స్లాబు మార్పు ద్వారా చార్జీలు పెంచడం దారుణమన్నారు.అలాగే ప్రభుత్వ భూములను విక్రయించేందుకు నిర్ణయం తీసుకోవడాన్ని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.నగం జీతాలతో సతమతమవుతున్న చిరుద్యోగులకు పెరిగిన విద్యుత్ బిల్లులు శరా ఘాతాలుగా మారాయని మండిపడ్డారు.వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

మనబడి నాడు-నేడు కు కొత్త రూపులు దిద్దుకో నున్న ప్రభుత్వ పాఠశాలలు

(విన్యూస్, పెడన) : ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలు గా తీర్చిదిద్దాలనే ఆశయం తో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మనబడి నాడు-నేడు కార్యక్రమాన్ని రూపొందించిన ఈ నేపథ్యంలో దీనిలో భాగంగా పట్టణ మరియు మండల పరిధిలో పాఠశాలలకు ఇసుక సిమెంటు వేగవంతంగా దిగుమతి అవుతున్నాయి అని వీటన్నిటినీ స్థానిక ఎమ్మెల్యే జోగి రమేష్ పర్యవేక్షణలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో మొదలు పెడతామని నియోజకవర్గ నోడల్ అధికారి మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా అన్నారు ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ సిమెంటు ఇసుక పాఠశాలలకు సంబంధించిన సీఆర్పీలు ప్రధాన ఉపాధ్యాయులు చూసుకోవాలన్నారు అంతేగాక పాఠశాలలకు సంబంధించిన తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో పనులు నిర్వహిస్తామని తెలిపారు పాఠశాలకు సంబంధించి ఎస్ టి ఎం ఎస్ యాప్ ని ఇంస్టాల్ చేసుకోవాలని అన్నారు ఈ అభివృద్ధికి కావలసిన నిధులకు సంబంధించి 15 శాతం రివాల్వింగ్ ఫండ్ నాడు నేడు ఖాతాలో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు పాఠశాలలకు సరఫరా చేసే ఇసుక నాణ్యతను పరిశీలించి మంచిదో కాదో పేరెంట్స్ కమిటీ తీసుకోవాలని కోరారు మొదటి విడత పనులు జూలై నెల ఆకారకు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు అన్నారు.

డాక్టర్ సుధాకర్ పై కేసులు తొలగించాలి:టీడీపీ నిరసన

(విన్యూస్, పొన్నూరు) : విశాఖ జిల్లా నర్సీపట్నం ఏరియా హాస్పిటలో అనస్థేషియా డాక్టర్ గా పనిచేస్తూ కరోనా నివారణలో భాగంగా హాస్పిటలో పనిచేస్తున్న డాక్టర్ల కు సిబ్బంది కి ప్రభుత్వం ఎన్ 95 మాస్క్ లు అందించటంలేదని అడిగినందుకు డా. సుధాకర్ ను ప్రభుత్వం సస్పెండ్ చేసి అక్రమ కేసులు బనాయించడం దారుణ మని స్థానిక తెలుగుదేశం దళిత నాయకులు నిరసన తెలిపారు.సోమవారం సాయంత్రం స్థానిక ఐ లాండ్ సెంటర్ లో వారు నిరసన ప్రదర్శన జరిపారు. విశాఖ వీధుల్లో డా. సుధాకర్ ను తాళ్ళతో చేతులు కట్టేసి నడి రోడ్డు లో లాఠీ లతో కొట్టి విశాఖ 4వ పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకొనివెళ్లి అక్రమంగా, అన్యాయంగా తప్పుడు కేసులు పెట్టించిన ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ దళిత డాక్టర్ సుధాకర్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు బండ్లమూడి బాబురావు, ఆశీర్వాదం, పఠాన్ అహమద్ ఖాన్,బొర్రు రామారావు, నన్నపనేని ప్రభాకర రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రమజీవులకు చేయూత

(విన్యూస్, పొన్నూరు) : వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బొద్దులూరి రంగారావు ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణం లోని రైలు కట్ట, తుంగభద్ర డ్రెయిన్ మధ్యలో నివసిస్తున్న పాత సీసాలు కాగితాలు ఏరుకుంటూ జీవించే అరవ యానాదులకు, రైలు కట్ట తూర్పువైపున నివసిస్తున్న నిరుపేదలకు మంగళవారం బియ్యం, కూరగాయలు, గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొద్దులూరి మాట్లాడుతూ లాక్ డౌన్ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆశీస్సులు తో నిత్యం పొన్నూరు పట్టణం,పరిసర ప్రాంతాల్లో కాయగూరలు నిత్యావసర సరుకులు పంపిణీ కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో వెనిగండ్ల విజయబాబు, గేరా సంజీవ్, పాస్టర్ షాలేం , బొలిశెట్టి ఏడుకొండలు, కొల్లేరు శ్రీనివాసరావు, షేక్ ఇనాయ తుల్లా , యాజలి అనిల్, ఇనగంటి సుబ్బారావు, గేరా విజయ భాస్కర్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల కు నిత్యవసర వస్తువులు పంపిణీ

(విన్యూస్, విజయవాడ) : గ్రావిటీ,శ్రీనివాస విద్యాసంస్థలు అధినేత పరుచూరి శ్రీనివాస్ జర్నలిస్టుల కు బియ్యం,నిత్యవసర వస్తువులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య కార్మికులు, వైద్య సిబ్బంది, పోలీసులు, జర్నలిస్టులు చేస్తున్న త్యాగం అనిర్వచనీ యమన్నారు.ఈ అపత్కాలంలో తమవంతు గా పేదలకు,నిరాశ్రయులకు నిత్యవసర వస్తువులు,ఆహార పదార్థాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జె శాప్)రాష్ట్ర కార్యదర్శి బి.జె.కుమార్,గౌరవ సలహాదారులు పులవర్తి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

7, కాదు 10,కాదు 14 మందికి కరోనా అంటు ప్రచారం...?: భయాంధోళనలో ప్రజలు

(విన్యూస్, మాచర్ల): మాచర్ల పట్టణంలో ఎరువుల వ్యాపారి కరోనా వైరస్‌తో మృతి చెంది 4రోజులు దాటింది. అతని నుండి అతని కుటుంబ సభ్యులకు మరికోందరు సన్నిహితులకు వైరస్ సోకిందంటు ప్రచారం జోరుగా సాకుతుంది. 7, కాదు 10, కాదు 14 మందికి కరోనా అంటు ఎవరికి తోచింది వారు ప్రచారం చేస్తున్నారు. దీంతో పట్టణంలో ప్రజలు తీవ్ర భయాంధోళనకు గురి అవుతున్నారు. కరోనా పరీక్షలు నిర్వహణలో ప్రభుత్వం ఆధునాతన సాంకేతిక పరికరాలను వాడుతున్నారు. 4రోజులు అయిన కుటుంబ సభ్యుల పరిస్థితి కాని, వారితో పాటు సన్నిహితులకు చేసిన పరీక్షల వివరాలు వెల్లడికాకపోవటంతో ప్రజలలో అనుమానాలతో పాటు భయాంధోళనలు కూడ కల్గుతున్నాయి. అధికారులు సదరు వార్డులో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కట్టడి చేయటంతో ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ప్రజలు భయాంధోళన చెందకుండా కేసులపై వివరాలు వెల్లడించాలని కోరుతున్నారు.

కోవిడ్-19 టాస్క్‌ఫోర్సు దాడులు, 5గురు షాపులపై కేసుల నమోదు

(విన్యూస్, మాచర్ల): జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం ఉదయం కోవిడ్-19 టాస్క్‌ఫోర్సు అధికారులు జరిపిన దాడులలో నిబంధనలు పాటించని 5 షాపులపై కేసులు నమోదు చేశారు. తూనికలు, కోలతలు తేడాలు గుర్తించి 2 చౌకడిపోలపై, ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్న 2 సిగరేట్లు అమ్మేషాపులపై , 1 పాలు విక్రయ కేంద్రంపై దాడులు చేసి కేసులు నమోదు చేసినట్లు తూనికలు కోలతల శాఖ ఇన్స్‌పెక్టరు జిఎస్ సునీల్‌కుమార్ తెలిపారు. సిఎస్‌డిటి కె శ్రీనివాసశర్మ మాట్లాడుతూ కిరాణా షాపులపై రెక్కి నిర్వహించగా ప్రభుత్వం సూచించిన ధరలకు లోబడి అమ్మకాలు చేస్తున్నారని వివరించారు. జిఎస్‌డి డిపార్టుమెంట్‌కు చెందిన డిసిటిఓ ఎం రవికుమార్ మాట్లాడుతూ కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు లాక్‌డౌన్ అమలు ఆవుతుందని, ఈ సందర్భంగా ఎవరైనా ఆక్రమంగా లాభార్జన చేయాలనే తలంపు చేస్తే వారి జిల్లా కలెక్టరు ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. దాడులలో మార్కెటింగ్ శాఖ అధికారి నరేంద్ర పాల్గొన్నారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279